క్లుప్తంగా

కిషన్‌రెడ్డిని కలిసిన రవికుమార్‌యాదవ్



గచ్చిబౌలి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డిని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రవికుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా కిషన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనకు రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

కృషి డిఫెన్స్ కాలనీ జలమయం



పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీ జలమయమైంది. సమాచారం తెలుసుకున్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్ ,ఎస్‌ఈ శంకర్ నాయక్, శానిటేషన్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లుతో కలిసి శుక్రవారం కృషి కాలనీ, నందన్ రతన్‌ప్రైడ్ కాలనీలో పర్యటించారు. వరద నీరు బయటికి వెళ్లేలా కాలువ (ట్రెంచ్) చేసి చిన్నవాగులోకి మళ్లించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటికి రాకూడదని కోరారు. వర్షంలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని రోడ్లపై మ్యాన్‌హోల్స్ గమనించాలని చెప్పారు.

చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం



భాగ్యనగర్‌కాలనీ: చేనేతకు చేయూతనిద్దాం... మన సాంప్రదాయాన్ని కాపాడుకుందాం... అనే నినాదంతో హెచ్‌యంటీ హిల్స్ రామాలయం ఎదురుగా కమ్యూనిటీ హాలులో హ్యాండ్లూమ్ సిల్క్ ఎక్స్‌పో సొసైటీ ఆధ్వర్యంలో చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో పోచంపల్లి, ఇక్కత్, భగల్పూర్ జాంధాని, బెంగాలీ కాటన్, ఉప్పాడ, వెంకటగిరి, ధర్మవరం సిల్క్ చీరలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు, ఖాదీ క్లాత్, వరంగల్ చేనేత టవల్స్, కాశ్మీర్ సిల్క్ చీరలు, జైపూర్ పాన్ మసాలా, తినుబండారాలు నోరూరిస్తాయని నిర్వాహకులు వికాస్ జైన్ తెలిపారు. ఈ మేళా ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

అండర్ బ్రిడ్జి.. ఆగాల్సిందే..

- చినుకుపడితే లింగంపల్లిలో రాకపోకలు బంద్
- రెండవ రోజూ వరద నీటితో నల్లగండ్ల ఫ్లైఓవర్‌వైపు వాహనాల మళ్ళింపు
- సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికుల డిమాండ్



ఇంకా నీటిలోనే లింగంపల్లి అండర్‌బ్రిడ్జి

శేరిలింగంపల్లి: లింగంపల్లి అండర్‌బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదు. చిన్నపాటి వానకే భారీగా వరద నీరు చేరడం.. వాహనాల రాకపోకలు నిలిచి పోవడం.. హైటెక్ సిటీకి దారి మళ్ళించడం ఏటా జరుగుతున్న తంతే. సమస్య నెలకొన్నపుడు ,ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పరిశీలించడం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామనడం పరిపాటిగా మారింది. కాగా నగరంలో హైటెక్ సిటీకి ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఈ ప్రాంతాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి విధులు నిర్వహించడానికి హైటెక్ సిటీకి వస్తుంటారు. కానీ ఈ అండర్‌బ్రిడ్జి సమస్య మాత్రం పరిష్కారం కావడంలేదు. తాజాగా గురువారం ఒక కారు వరదనీటిలో చిక్కుకోగా జీహెచ్‌ఎంసీ, డీఆర్‌ఎఫ్ సిబ్బంది రక్షించారు. ఇలాంటి ఘటనల నేపథ్యంలో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సర్వత్రా డిమాండ్ వస్తోంది.

పై నుంచి వచ్చే వరదతోనే సమస్య

- ముఖ్యంగా రైల్వే అండర్‌బ్రిడ్జికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వైపు నుంచి, లింగంపల్లి రైల్వే స్టేషన్ వైపు నుంచి, లింగంపల్లి రోడ్డు నుంచి, హుడాకాలనీ కొత్త రోడ్డు నుంచి వరద నీరు వచ్చి చేరడంతో సమస్య తలెత్తుతుంది.
- అన్నివైపులా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పైప్‌లైన్ ఏర్పాటు చేయడంతో బాటు రోడ్డుకు ఇరువైపులా వరదనీటి కాలువలు ఏర్పాటు చేయాలని స్థానికులు సూచిస్తున్నారు.

వర్షం ఇక్కట్లు..

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో శుక్రవారం కూడా వర్షం కురవడంతో వాహనాల మళ్లింపు కొనసాగుతోంది. లింగంపల్లి అండర్‌బ్రిడ్జి కింద వరదనీరు వస్తూండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. సూచికగా అండర్‌బ్రిడ్జికి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో లింగంపల్లి నుంచి నల్లగండ్ల ఫ్లైఓవర్ మీదుగా గుల్‌మొహర్ పార్కు మీదుగా గచ్చిబౌలి వైపు వెళ్ళే వాహనాలను మళ్ళించారు.

దూబేకాలనీలో రోడ్డు క్లోజ్..

- దూబే కాలనీలో ప్రధానరోడ్డును శుక్రవారం జీహెచ్‌ఎంసీ అధికారులు మూసివేయించారు. కాలనీలోని ఓ సెల్లార్ వద్ద విద్యుత్ స్తంభం కూలిపోవడంతో రోడ్డును మూసివేయాలని ఆదేశించారు.

బయోడైవర్శిటీ పార్కు వద్ద కూలిన చెట్టు

- వర్షానికి బయోడైవర్శిటీ పార్కు వద్ద చెట్టు పడిపోయింది. ఈ విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి జీహెచ్‌ఎంసీ సర్కిల్ అధికారులు, డీఆర్‌ఎఫ్ బృందం చెట్టును తొలగించారు.

నల్లగండ్లలో పర్యటించిన అధికారులు

- జీహెచ్‌ఎంసీ అధికారులు నల్లగండ్లలో పరిస్థితిని పరిశీలించారు. ప్రజలకు జాగ్రత్తలను వివరించారు. నల్లగండ్ల ఏరియాలో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డి, డీఎంఅండ్‌హెచ్ డాక్టర్ నగేష్‌లు సిబ్బంది చేపట్టిన సహాయక చర్యలను పరిశీలించారు.



దూబే కాలనీలో ప్రధానరోడ్డు మూసివేత



బయోడైవర్శిటీ పార్కు కూడలి వద్ద కూలిన చెట్టును తొలగిస్తున్న సిబ్బంది



నల్లగండ్లలో సర్కిల్ అధికారుల సహాయక చర్యలు

బాధ్యతలు స్వీకరించిన డీసీపీ సందీప్



గచ్చిబౌలి: మాదాపూర్ డీసీపీ గోనె సందీప్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మేడ్చల్ డీసీపీగా పని చేసిన ఆయనను మాదాపూర్‌కు బదిలీ చేశారు. మాదాపూర్ డీసీపీగా పని చేసిన శిల్పవల్లిని హైదరాబాద్ సిటీ అడ్మిన్ డీసీపీగా బదిలీ చేశారు.

సమస్యలు పరిష్కరించాలి



అస్తవ్యస్తంగా ఉన్న మ్యాన్‌హోల్‌ను చూపిస్తున్న సురేష్‌నాయక్ తదితరులు

మాదాపూర్: కాంగ్రెస్ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు దేవావత్ సురేష్‌నాయక్ శుక్రవారం మాదాపూర్‌లోని వివిధకాలనీలలో , బస్తీలలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మ్యాన్‌హోల్స్‌లో చెత్తాచెదారం ఉండడంతో వర్షపునీరు రోడ్డుపై నిలుస్తుందన్నారు. అధికారులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగేశ్.డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి: లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.3 కోట్లతో ప్రతిపాదనలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ వెల్లడించారు. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతారన్నారు. శుక్రవారం ఆయన జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద జీహెచ్‌ఎంసీ అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమది చేతల ప్రభుత్వమని, సమస్య పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. నాలావిస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ముంపు సమస్య మళ్ళీ పునరావృత్తం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు .జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, ఎస్‌ఈ శంకర్‌నాయక్, ఈఈ శ్రీనివాస్, ఈఈ శ్రీకాంతిని, డీఈ రమేష్, ఏఈలు సునీల్, జగదీష్, సంతోష్‌రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.



లింగంపల్లి అండర్‌బ్రిడ్జి వద్ద పరిస్థితిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, అధికారులు, నాయకులు

కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటన

హఫీజ్‌పేట్ : గత నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జలమయమైన ప్రాంతాలలో శుక్రవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు ఇందిరానగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో సుమారు రూ.3.70 కోట్లతో వరద నీటి కాలువ నిర్మిస్తున్నామన్నారు. ఇందిరానగర్‌లో నెలకొన్న మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా వరదనీటి కాలువ చేపట్టామన్నారు. జీహెచ్‌ఎంసీ ఎస్‌ఈ శంకర్ నాయక్, ఈఈ శ్రీకాంతి, ఏఈ సంతోష్, చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, అంజద్ పాషా, గిరి, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

కరోనా పరీక్షలు

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి లో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం 09 మందికి కోవిడ్ ర్యాపిడ్ ఆంటీజన్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగిటివ్ వచ్చిందని నిర్వాహకులు మనోహర్ తెలిపారు. అదేవిధంగా 10 మందికి ఆర్టీపీసీఆర్ టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు.

చారిత్రక భవనాలను సంరక్షించాలి

ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వీసీ సులేమాన్ సిద్దిఖీ



మాట్లాడుతున్న ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ సులేమాన్ సిద్దిఖీ

రాయదుర్గం: చారిత్రక భవనాలను సంరక్షించాల్సిన అవసరం ఉందని ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ సులేమాన్ సిద్దిఖీ అన్నారు. గచ్చిబౌలిలోని ఉర్దూ విశ్వవిద్యాలయంలోని సయ్యద్ హమీద్ లైబ్రరీ ఆడిటోరియంలో ప్రొఫెసర్ సాదిక్ నఖ్వీ స్మారక ఉపన్యాసం 'యాన్ అవుట్‌లైన్ హిస్టరీ ఆఫ్ సోషియో, కల్చరల్ అండ్ మిస్టిక్‌లైఫ్ ఇన్ ద దక్కన్' అనే అంశంపై నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతగల పౌరులుగా సమాజం సంస్కృతి యొక్క ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు. వారసత్వం, సంస్కృతి సారథులుగా వ్యవహరించాలన్నారు. మధ్యయుగ కాలంలోని ఇంజనీరింగ్ అద్భుతాలను మనం సంరక్షించాల్సిన అవసరాన్ని అందరూ గుర్తించాలని, నేటి తరానికి స్మారక చిహ్నాలని అన్నారు. కార్యక్రమంలో ఉర్దూ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇష్తియాక్ అహ్మద్, ప్రొఫెసర్ దీపక్‌కుమార్, యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ అక్తర్ పర్వేజ్, మీర్ ఫిరాసత్‌అలీ ఖుస్రో, అసిస్టెంట్ లైబ్రేరియన్ డాక్టర్ ఫైసల్ ముస్తఫా పాల్గొన్నారు.

ముత్తమిలరసన్‌కు ఫెలోషిప్ అవార్డు



రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం ముత్తమిలరసన్‌కు ప్రతిష్టాత్మకమైన ఫెలోషిప్ అవార్డు లభించింది. ఆయన 'హర్ గోవింద్ ఖురానా–ఇన్నోవేటివ్ యంగ్ బయోటెక్నాలజిస్ట్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపికయ్యారు. హెచ్‌సీయూలోని స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్‌లోని ప్లాంట్ సైన్సెస్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్నారు. 'ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్–2023'ను పురస్కరించుకొని ప్రదానం చేసిన ఐవైబీఎఫ్ అవార్డు ఆహారం, పోషకాహార భద్రతను పరిష్కరించడానికి తక్షణ పరిశోధన దృష్టికి అర్హమైన మైనర్ మిల్లెట్లపై వినూత్న పరిశోధనలను కొనసాగించడానికి ప్రోత్సహిస్తుంది. ఆయనను పలువురు ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీ ప్రతినిధులు అభినందించారు.

సమాచారం

హఫీజ్‌పేట్ : చందానగర్ వార్డు కార్యాలయ అధికారుల వివరాలు

వార్డు కార్యాలయం : గౌతమీనగర్ కమ్యూనిటీహాల్, చందానగర్

హోదా	అధికారి పేరు	ఫోన్ నంబర్
ఏఎంసీ	ఎం.గిరి	9000230023
ఇంజనీరింగ్	జి.సంతోష్ కుమార్	9246575931
శానిటేషన్	బి.రవికుమార్	9550347686
యూబీడీ	బి.రాజేశ్వరి	9000983948
యూసీడీ	వీఏఎస్ లక్ష్మీ, వీఆర్‌పి	9247824832
ఎంటమాలజీ	ఈ.శ్రీనివాస్	9059446926
ఎలక్ట్రికల్	పి.రామ్మోహన్‌రావు	6309029543
	కె.రాము	9160167388
వెటర్నరీ	డాక్టర్ అబ్దుల్ బాసిత్	8121041420
కంప్యూటర్ ఆపరేటర్	విజయలక్ష్మి	9347580517
టీఎస్‌పీడీసీఎల్	రాజ్‌కుమార్, ఏఈ	9440813169
వాటర్‌వర్క్స్	సునీత, మేనేజర్	9182911255
	కిష్టప్ప	9640748419
హెల్త్	డాక్టర్ కీర్తి	9182911255
	సీహెచ్.స్వామి (సీహెచ్‌ఓ)	8790223322
	మరియా (ఆశ)	6300461012

జలమండలి అధికారులు

శేరిలింగంపల్లి డివిజన్ జనరల్ మేనేజర్ రాజశేఖర్	9989989535
మాదాపూర్ సబ్ డివిజన్..	
శరత్‌కుమార్‌రెడ్డి (డీజీఎం, మాదాపూర్)	9989988370
బి. యాదయ్య (మేనేజర్, మాదాపూర్)	9154297400
నరేందర్‌రెడ్డి (మేనేజర్, గచ్చిబౌలి)	7331185784
అభిషేక్ (మేనేజర్, నల్లగండ్ల)	9154867438
సందీప్ కుమార్ (మేనేజర్, కొండాపూర్)	9550731232
విక్రమ్‌రెడ్డి (మేనేజర్, డోయన్స్)	9989989382
చందానగర్ సబ్ డివిజన్..	
టి. నాగప్రియ (డీజీఎం, మియాపూర్)	9989996001
వి. సాయి చరిత (మేనేజర్, మియాపూర్)	9154866702
ఎస్‌వీఎస్ సుబ్రమణ్యం రాజు (మేనేజర్, చందానగర్)	9989989045
వై.సునీత (మేనేజర్, దీప్తిశ్రీనగర్)	9154867431
పూర్ణేశ్వరి(మేనేజర్, హఫీజ్‌పేట్)	7331185747
ఆర్సీపురం సబ్ డివిజన్..	
శివ కృష్ణ (డీజీఎం)	7337350848
ఎం.జనార్దన్ (మేనేజర్, ఆర్సీపురం)	9989991590
వి.ప్రవీణ్‌కుమార్ (మేనేజర్, పటాన్‌చెరు)	8790011977
మంచినీటి ట్యాంకర్ కోసం	: 155313
విద్యుత్ అధికారులు	
చందానగర్ ఏడీఈ శ్యాంరావు	8332872962
మాతృశ్రీనగర్ సబ్‌స్టేషన్ ఏఈ రాజేందర్	9440813167
ఫ్యూజ్ ఆఫ్ కాల్ 24/7	9490153510

ఆపరేషన్ ముస్కాన్‌లో తప్పిపోయిన బాలుడి గుర్తింపు

రాయదుర్గం: సైబరాబాద్ పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ ముస్కాన్'లో తప్పిపోయిన బాలుడు క్షేమంగా దొరికిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. సైబరాబాద్ పోలీసులు 'ఆపరేషన్ ముస్తాన్-9'ని జూలై 1 నుంచి 31 వరకు నిర్వహించాలని తలపెట్టారు. అందులో భాగంగా నిరాశ్రయులైన పిల్లలు, బాల కార్మికులు, భిక్షాటన చేసే పిల్లలు, ర్యాగ్ పికింగ్ పిల్లలను గుర్తించడం ఈ కార్యక్రమంలో చేపడతారు. సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర ఆదేశంపై డీసీపీ (డబ్ల్యూ, సీఎస్‌డబ్ల్యూ) నితికాపంత్ ఆధ్వర్యంలో సబ్‌ఇన్‌స్పెక్టర్, ఒక మహిళా కానిస్టేబుల్, ముగ్గురు పోలీసు కానిస్టేబుళ్లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కొన్ని కారణాల వల్ల విడిపోయిన నమోదు కాని పిల్లలను గుర్తించడానికి ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్–'దర్పణ్ యాప్'ని ఉపయోగిస్తున్నారు. శుక్రవారం డీసీపీ నితికాపంత్ సూచనలతో మియాపూర్ డివిజన్ బృందం చందానగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళగా దర్పణ్ యాప్‌లో బాలుడి ఆచూకీ లభించింది. జూన్ 29న 11.20 గంటలకు తప్పిపోయిన శివరాజ్ కుమారుడు ప్రజ్వల్ అనే 9 ఏళ్ళ బాలుడు ఆడుకోవడానికి వెళ్లి తప్పిపోయాడు. బాలుడి అత్త చందానగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు ప్రారంభించారు. బాలుడు దొరకడంతో పోలీసులు మధురానగర్‌లోని ఆశ్రి సొసైటీ హోమ్‌లో చేర్పించారు.

వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య



సౌజన్య (ఫైల్)


మియాపూర్: వరకట్న వేధింపులు తాళలేక ఓ వివాహిత గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకొన్న సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ ప్రేమ్‌కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూల్‌కు చెందిన శ్రీనివాస్, రామసుబ్బమ్మ దంపతుల రెండవ కూతురు సౌజన్య (30) ను కడపకు చెందిన కోనేటి భరత్‌కు ఇచ్చి ఆరేళ్ల క్రితం 12 తులాల బంగారం, నగదు, సామాగ్రిని ఇచ్చి వివాహం చేశారు.కోనేటి భరత్ మియాపూర్‌లోని రెడ్డి కాలనీలో భార్య సౌజన్య, కుమారుడు దీక్షిత్, కుమార్తె అక్షితతో కలిసి ఉంటున్నారు. కాగా భరత్ వసంత్‌నగర్‌లోని విద్యుత్ శాఖలో ఆర్టిజెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కొంతకాలంగా భార్య సౌజన్యను అదనపు కట్నం తీసుకురావాలని ఒత్తిడి చేస్తుండగా పెద్దలు నచ్చ జెప్పారు. అయినప్పటికీ వేధింపులు ఆగలేదు.దీంతో సౌజన్య గురువారం ఉదయం ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే దగ్గరలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సౌజన్య మృతి చెందింది. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సౌజన్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతురాలి తల్లిదండ్రులు శ్రీనివాస్, రామసుబ్బమ్మల ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

వరద నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలి

మియాపూర్: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని నడిగడ్డతాండలో శుక్రవారం పర్యటించారు. కాలనీలో సమస్యలు, ముంపు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరద నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని జీహెచ్‌ఎంసీ సిబ్బందికి సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

అవసరమైన చోటలేక..

ఉన్నచోటకు పోలేక.. రోడ్డు దాటుతున్న పాదచారులు



ఆల్విన్ ఎక్స్ రోడ్డు వద్ద అలంకారప్రాయంగా మారిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జి

- పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు
- మియాపూర్ ఆల్విన్ ఎక్స్ రోడ్డు వద్ద పనిచేయని లిఫ్టులు
- అలంకారప్రాయంగా ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు

మియాపూర్: ప్రధాన రహదారులు దాటే క్రమంలో పాదచారులు ప్రమాదాల బారినపడుతున్నారు. ప్రజలు రోడ్డు దాటడానికి ఏర్పాటు చేసిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు అలంకార ప్రాయంగా మారాయి. మియాపూర్, మదీనాగూడ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ప్రజలకు అవసరమైన చోట లేకపోవడంతో పాదచారులు రోడ్డు దాటుతున్నారు. దీంతో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి.వాహనాల రద్దీ .. ప్రజలు ఎక్కువగా వెళ్లే ప్రాంతాల వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాల్సి ఉండగా అవసరం లేని చోట ఏర్పాటు చేయడం.. ఎఫ్‌ఓబీలు దూరంగా ఉండడంతో పాదచారులు ఉపయోగించడం లేదు. ఇక ఉన్న వాటికి సరైన నిర్వహణ లేకపోవడంతో లిఫ్టులు, ఎస్కలేటర్లు పనిచేయక మహిళలు, వృద్ధులు బ్రిడ్జి ఎక్కలేక రహదారి దాటుతున్నారు. దీంతో నిత్యం జాతీయ రహదారిపై ఏదో ఓ చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

- మియాపూర్ జాతీయ రహదారిపై రోడ్డు దాటాలంటే గగనమే. ఈ పరిస్థితిలో పాదచారుల కోసం గత నాలుగు సంవత్సరాల క్రితం మియాపూర్ బొల్లారం, ఆల్విన్ కాలనీ ఎక్స్ రోడ్డు వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు. అదే విధంగా ఏడాది క్రితం మదీనాగూడలోని దీప్తిశ్రీనగర్, గంగారం సమీపంలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేశారు.
- నిర్వహణ లోపం కారణంగా లిఫ్టులు పని చేయడం లేదు. అదే విధంగా ఎస్కలేటర్లు కూడా మరమ్మతులకు నోచుకోకపోవడంతో మహిళలు, వృద్ధులు అధికశాతం మెట్లు ఎక్కి వెళ్లలేక రోడ్డును దాటాల్సి వస్తోంది.
- బొల్లారం క్రాస్ రోడ్డు, ఆల్విన్ క్రాస్ రోడ్డు సిగ్నల్స్ వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సిగ్నల్స్ పడిన సమయంలో పాదచారులు రోడ్డు దాటుతున్నారు. దీంతో బొల్లారం క్రాస్ రోడ్డు, ఆల్విన్ క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు నిరుపయోగంగా మారాయి.
- ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను మియాపూర్ న్యూ కాలనీ వద్ద, మంగళవారం మార్కెట్ సమీపంలో, మియాపూర్ బస్టాప్ వద్ద, టాకీటౌన్ సినీ థియేటర్ వద్ద, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, చెన్నయ్ షాపింగ్ మాల్, చందానగర్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉండేదని ప్రజలు వాపోతున్నారు.
- రద్దీ ప్రాంతాలలో షాపింగ్‌మాల్స్ ఉండడం వల్ల అక్కడ ఎక్కువగా జనం రోడ్డు దాటుతూ ఉంటారు. అక్కడి నుండి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు సుమారు 200 నుండి 300 మీటర్ల దూరంలో ఉన్నాయి. దీంతో అక్కడి వరకు నడిచి వెళ్లి బ్రిడ్జిలు ఎక్కలేక జనం ఎక్కడపడితే అక్కడ రోడ్డు టుతున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు.



మియాపూర్ ఆల్విన్ ఎక్స్ రోడ్డు వద్ద పనిచేయని లిఫ్ట



మదీనాగూడ వద్ద జాతీయ రహదారిని దాటుతున్న పాదచారులు